Press note. Date:11-04-2021.

జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.శరత్ ఆదివారం నాడు సెల్ కాన్ఫరెన్స్ ద్వారా PHC, CHC కేంద్రాల వైద్యాధికారులు, కోవిడ్ పరీక్షలు, వాక్సినేషన్ ప్రక్రియను ఆరోగ్య కేంద్రాల వారీగా సమీక్షించారు. 45 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి వాక్సినేషన్ అందేలా చర్యలు తీసుకోవాలని, క్షేత్రస్థాయిలో సబ్ సెంటర్ వరకు వ్యాక్సినేషన్ పాయింట్లు పెంచుకోవాలని, రోజు వారి టార్గెట్ సాధించాలని, సూచించారు. కోవిడ్ పరీక్షలు పెంచాలని, ప్రైమరీ కాంటాక్ట్స్ పరీక్షలను అధిక శాతం నిర్వహించాలని, ర్యాపిడ్ ఆంటిజెమ్ టెస్టింగ్ కిట్స్ ప్రతి కేంద్రంలో అందుబాటులో ఉండాలని తెలిపారు. సరిహద్దు చెక్ పోస్టుల వద్ద పరీక్షలు ఎక్కువగా నిర్వహించాలని తెలిపారు.